# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్
07.05.2025

24 క్యారెట్లు 90,215.00 | కిలో వెండి 1,07,997.00 | 36 °C | సంపుటి:3 | సంచిక:186

www.vishalabharati.com




# యుద్ధ మేఘాలు

- సరిహద్దు గ్రామాల్లో శరవేగంగా బంకర్ల నిర్మాణాలు
- పహల్గాంలో ఉగ్రదాడి నుంచి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు
- పాకిస్థాన్‌పై భారత్ దాడి చేస్తుందనే అంచనాలు
- నేడు దేశవ్యాప్తంగా సివిల్ డిఫెన్స్ డ్రిల్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు క్రమంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధ మేఘాలు అలుముకున్నాయి. త్వరలోనే పాకిస్థాన్‌పై భారత్ దాడి చేస్తుందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో జమ్మూలోని అంతర్జాతీయ సరిహద్దుకు ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో భూగర్భ బంకర్ల నిర్మాణాన్ని భారత ప్రభుత్వం వేగవంతం చేసింది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి జమ్ము కశ్మీర్ సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని పాకిస్థాన్ సైన్యం ఎడతెరిపి లేకుండా కాల్పులు జరుపుతోంది. ఈ కాల్పుల నుంచి సరిహద్దు ప్రాంత ప్రజలను రక్షించడానికి భారత ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన బంకర్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు రక్షణ

..మిగతా 2 లో

# ఆపరేషన్ సింధూర్

## పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు

- పాకిస్థాన్‌లోని బహవల్‌పూర్‌లో మిసైల్ దాడితో తరలిపోతున్న ప్రజలు
- పాక్‌పై ప్రతీకార దాడులు ప్రారంభించిన భారత్..
- మొత్తం 9 ఉగ్ర స్థావరాలు ధ్వంసం
- త్వరగా ముగిసిపోవాలని ఆశిస్తున్నా
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- భారత సైన్యం పట్ల గర్వంగా ఉంది: రాహుల్‌గాంధీ
- సైన్యంతో పాటే మేమూ: స్టాలిన్
- మొత్తం నాశనం చేసేయండి: అసదుద్దీన్ ఒవైసీ



**పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత సైన్యం మెరుపు దాడులు ప్రారంభించింది. ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్ర శిబిరాలపై భారత సైన్యం దాడి చేసి పాక్ ఆక్రమిత కశ్మీర్‌తోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసింది. ఉగ్రదాడిలో తమ జీవిత భాగస్వాములను కోల్పోయిన మహిళల కన్నీరు తుడిచేలా ఆపరేషన్ సింధూర్ పేరిట పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత త్రివిధ దళాలు భీకర దాడులు ప్రారంభించాయి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు పాక్‌లోని నాలుగు ఉగ్రవాద శిబిరాలపై భారత్ మిస్సైళ్ల వర్షం కురిపించింది.**

విశాలభారతి, వెబ్ డెస్క్:

లష్కరే తయ్యిబా, జైష్ ఏ మహ్మద్, హిజ్బుల ముజాహిద్దీన్, ఇతర ఉగ్రసంస్థల స్థావరాలు టెర్రర్ నెట్వర్క్‌లు ధ్వంసం చేయడమే లక్ష్యంగా బుధవారం తెల్లవారుజాము నుంచి మెరుపుదాడులకు దిగింది. బహావల్‌పూర్, మురిద్కే, కోట్లీ, గుల్‌పూర్, సవాయ్, సర్జాల్, బర్నాలా, మెహమూనా ప్రాంతాలపై దాడి దాడులకు దిగింది.మొత్తం 9 ఉగ్ర స్థావరాలను, వారి

..మిగతా 2 లో

# ఉగ్రదాడి మోదీకి ముందే తెలుసు

- ఘటనకు 3 రోజులకు ముందే ఇంటెలిజెన్స్ సమాచారం
- ఆ సమాచారంతోనే మోదీ కశ్మీర్ ట్రిప్ రద్దు
- ముందే సమాచారం ఉన్నప్పుడు పహల్గాంలో మరింత భద్రత ఎందుకు చేపట్టలేదు..?
- పహల్గాం ఘటనపై పాకిస్థాన్ పై ఏ చర్య తీసుకున్నా కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



..మిగతా 2 లో



## సీఎం రేవంత్ ది ముక్కుసూటిగా తత్వం

- ఉన్నది ఉన్నట్టుగా చెప్తారు
- గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరి చేస్తున్నాం
- రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారు
- మంత్రి శ్రీధర్ బాబు

2 లో

# అప్పు కేసీఆర్ ఘనకార్యమే

- కాళేశ్వరం ఎనిమిదో వింత
- ఆ ప్రాజెక్ట్ మూడేళ్లలోనే నెర్రలు
- కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో భారీగా అవినీతి చేసింది
- అప్పులు తీర్చుకుంటూ తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో భారీగా అవినీతికి పాల్పడిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 8 నుంచి రూ.19 వేల కోట్లకు పైగా అప్పు చేసిందని ఆరోపణలు చేశారు. వడ్డీకి అప్పు తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్రం మీద కేసీఆర్ గుదిబండ పెట్టిందని ఆరోపించారు. ఆ అప్పులు తీర్చుకుంటూ తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని



..మిగతా 2 లో

# తెలంగాణ పరువు పోయింది

- రాష్ట్రం దివాలా తీసిందని సీఎం చెప్పడం సిగ్గు చేటు
- చెప్పులు ఎత్తుకుపోవడం కాంగ్రెస్ కల్చర్
- హామీలు అమలు చేయకుండా చేతులు ఎత్తేస్తావా ..?
- అప్పులు ఉన్నాయని తెలిసి హామీలు ఎందుకు ఇచ్చారు
- కేంద్రమంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దివాలా తీసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. ప్రభుత్వం చివరి దాక ఉంటుందా అని ప్రజల్లో చర్చ మొదలైందని బండి సంజయ్ కుమార్ చెప్పారు. భవిష్యత్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భయపడుతున్నారని బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో తెలంగాణ పరువు పోయిందని విమర్శించారు. చెప్పులు ఎత్తుకుపోవడం కాంగ్రెస్ కల్చర్ అని షాకింగ్ కామెంట్స్ చేశారు. సీఎం



..మిగతా 2 లో



## ఆర్టీసీ కార్మికులు సమ్మె వాయిదా

- పొన్నం ప్రభాకర్‌తో ఆర్టీసీ జేఏసీ చర్చలు సఫలం
- ఉద్యోగుల సమస్యలపై ముగ్గురు ఐఏఎస్ తో అధికారుల కమిటీ
- వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- సమస్యలు పరిష్కరించకపోతే మళ్లీ సమ్మెకు దిగుతాం - ఆర్టీసీ జేఏసీ

2 లో

# నేడు దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్

- భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు
- 54 ఏళ్ల తరువాత దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్
- 1971లో భారత్-పాక్ మధ్య యుద్ధం
- 1962లో భారత్-చైనా యుద్ధం
- హైదరాబాద్ లో 4 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్
- మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు ఎన్‌సీసీ ఎన్ఎస్ఎస్, కళాశాలలు విద్యార్థులను భాగస్వాముల్ని చేయండి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈనేపథ్యంలో నేడు దేశవ్యాప్తంగా సివిల్ మాక్‌డ్రిల్స్ నిర్వహణకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. సరిగ్గా 54 ఏళ్ల క్రితం అంటే 1971లో భారత్‌పాక్ మధ్య యుద్ధం జరిగింది. అప్పుడు మన దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. అంతకంటే ముందు 1962లో భారత్‌చైనా యుద్ధం జరిగింది. అప్పుడు అసోంలో మాక్ డ్రిల్ నిర్వహించారు.ప్రతీకార చర్యలు మిలటరీ స్థాయిలో కొనసాగుతుండగా, పాక్ నుంచి

..మిగతా 2 లో

# మాజీ మంత్రి సబిత నిర్దోషి

- ఓబులాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు ప్రకటన
- 12 ఏళ్ల పాటు న్యాయం కోసం పోరాటం చేశా
- ఈ క్రమంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా
- కన్నీళ్లతో మెట్లెక్కానంటూ.. గుర్తు చేసుకున్న మాజీ మంత్రి సబిత
- 5 గురు నిందితులను దోషులుగా తేల్చుతూ వారికి శిక్షలు ఖరారు
- ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడు ఏళ్ల జైలు
- 15 సంవత్సరాల తరువాత తుది తీర్పు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఓబులాపురం మైనింగ్ కేసులో తనను నిర్దోషిగా సీబీఐ కోర్టు ప్రకటించడం పట్ల మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కేసులో ఆమెను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో మంగళవారం




..మిగతా 3 లో

## భారత్-బ్రిటన్ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

విశాలభారతి, స్టేట్ బ్యూరో;భారత్-బ్రిటన్ దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం కుదిరింది. ఇరుదేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ వాణిజ్య ఒప్పందంపై అవగాహన కుదిరినట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. ఇది చారిత్రక ఒప్పందమని హర్షం వ్యక్తం చేశారు."భారత్, బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ ఒప్పందం ఉభయదేశాలకు ప్రయోజనకరం. ఇదొక చారిత్ర మైలురాయి. ఇది ఇరుదేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకుంది. వాణిజ్యం, పెట్టుబడులు, వృద్ధి, ఉద్యోగాలను కల్పన, ఆవిష్కరణలను మరింతగా పాదుకొలుపుతుంది. త్వరలోనే బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు భారత్‌లో ఆహ్వానం పలికేందుకు ఎదురుచూస్తున్నా" అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా, భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడానికి మూడేళ్ల పట్టింది. మోదీ, బ్రిటన్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అక్టోబర్ 2022 నాటికి దీనిపై ఒక ముగింపునకు రావాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. అప్పట్నించి పలుమార్లు సంప్రదింపులు జరిగాయి. ఆల్కహాల్, ఆటోమొబైల్స్‌పై సుంకాలు సహా సహా పలు అంశాలపై భిన్నాభిప్రాయాలు, యూకే రాజకీయ పరిణామాలతో జాప్యం జరుగుతూ వచ్చింది.

# మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న బాలిక

- ప్రేమించమని వేధింపులకు గురిచేసిన బాలుడు
- ఇంస్టాగ్రామ్ లో అసభ్యకరమైన మెసేజ్ లు పెట్టిన బాలుడు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన మారని బాలుడు
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతి మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది.వివరాల్లోకి వెళితే రంగనాయకుల గుట్ట హయత్ నగర్ కు చెందిన కనిగిరి విజయ్ తిరుపతమ్మ దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు వారి రెండవ కూతురు మీనాక్షి వయస్సు 14 సంవత్సరాలు గవర్నమెంట్ హై స్కూల్ హయత్ నగర్ నందు 9వ తరగతి చదువుతుంది. గత ఆరు నెలల నుండి మీనాక్షి తన ఇంట్లో ఉన్నటువంటి కుక్కను తీసుకొని రోజు తన ఇంటి ఎదురుగా ఉన్నటువంటి పార్కులో వాకింగ్ కు వెళ్తుండగా అక్కడే ఉంటున్నటువంటి కాలనీకి చెందిన పానుబోతు రోహిత్ తండ్రి స్వామి అనే వ్యక్తి మీనాక్షిని ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టాడు. మీనాక్షి ఇంటికి వచ్చి రోహిత్ ప్రేమతో తన వెంట పడుతూ వేధిస్తున్న విషయంపై తన తండ్రి విజయకి చెప్పగా ఇట్టి విషయం ను రోహిత్ తండ్రి స్వామికి తెలియజేయడం జరిగింది విజయ్ వాళ్ళ అన్న మొగులయ్య ఇద్దరు కలిసి స్వామి వాళ్ళ ఇంటికి వెళ్లి తమ కుమారుడు రోహిత్ మీనాక్షి ని ప్రేమ పేరుతో వేధిస్తూ విషయంపై మందలించడం జరిగింది, మరల మీనాక్షి జోలికి రాకుండా చూసుకుంటానని రోహిత్ వల్ల తండ్రి స్వామి హామీ ఇవ్వడం జరిగిందని ఆ తర్వాత గత కొద్ది రోజులుగా రోహిత్ తన తమ్ముడు వాడుతున్నటువంటి నూతన ఇన్స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షి ఇంస్టాగ్రామ్ అకౌంట్ కి తరచుగా వీడియో కాల్స్, మెసేజ్లు చేయడం మొదలుపెట్టాడు ఇట్టి విషయం గురించి విజయ్ తన ఫోన్ ద్వారా రోహిత్ వల్ల తండ్రి స్వామికి పలుమార్లు చెప్పిన తన కొడుకు రోహిత్ మీనాక్షి జోలికి రాకుండా మందలించాలని చెప్పడం జరిగిందని ఎన్ని మార్లు చెప్పిన వినకుండా మీనాక్షికి అసభ్యకరమైన మెసేజ్లు పెడుతూ వీడియో కాల్స్ చేస్తూ వేధిస్తున్నాడని రోహిత్ తండ్రికి చెప్పగా స్వామి తాను ఊర్లో ఉన్నానని అక్కడికి వచ్చాక మాట్లాడుతానని చెప్పాడు. కానీ ఇప్పటివరకు రోహిత్ ని పిలిచి మాట్లాడలేదు ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల 28 నిమిషాల సమయంలో మరల రోహిత్ తన తమ్ముడు ఇంస్టాగ్రామ్ అకౌంట్ ద్వారా మీనాక్షి ఇంస్టాగ్రామ్ కి ఐలవ్ యు టూ అంటూ మెసేజ్లు చేసాడు. రోహిత్ వాళ్ళ నాన్న స్వామికి ఇదే విషయంలో నిర్లక్ష్యంగా మాట్లాడాడు. దీంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన విజయ్ వాళ్ళ బామ్మర్ది భార్య చనిపోగా విజయ్ తన భార్య తిరుపతమ్మ మానాజీపేట మహబూబ్నగర్ జిల్లాకి వెళ్లడంతో ఆరోజు రాత్రి పిల్లల్ని ఇంటి వద్ద ఉంచి వెళ్లడం జరిగింది తిరిగి అనగా సోమవారం రోజు 11 గంటలకు విజయ్ తిరుపతమ్మ ఇంటికి తిరిగి రాగా మీనాక్షి తన తండ్రితో వాళ్లు షాప్ కు వెళ్లినప్పటి నుండి రోహిత్ మరల ఇంటికి వచ్చి తనను ప్రేమించమని లేకపోతే నీ సంగతి చూస్తా అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. అదే రాత్రి కావడంతో ఉదయం వెళ్లి మాట్లాడదామని నచ్చజెప్పి అందరూ కలిసి పడుకోవడం జరిగింది. మంగళవారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల 30 నిమిషాలకు తిరుపతమ్మ డ్రింకింగ్ వాటర్ వస్తుందని లేచి చూడగా తన కూతురు మీనాక్షి వల్ల ఇంట్లో ఉన్నటువంటి కిరణం షాపులు రేకుల ఐరన్ పైపునకు సున్నిత ఉరివేసుకొని కనిపించగా వెంటనే తన భర్త విజయను లేపి విషయం చెప్పడం జరిగిందని వాళ్లు వెళ్లి చూసేసరికి మీనాక్షి అప్పటికే చనిపోయినట్లు తెలిసింది రోహిత్ ప్రేమ పేరుతో వెంటపడుతూ వేధిస్తూ ఇంస్టాగ్రామ్ నందు వీడియో కాల్స్ చేస్తూ మెసేజ్లు పెడుతూ తన కూతురికి మరణానికి కారణమైనటువంటి రోహిత్ ను స్వామి నూతన్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై ఇన్స్పెక్టర్ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాజీ మంత్రి సబిత నిర్దోషి

**మొదటిపేజీ తరువాయి**
హైదరాబాద్‌లో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. తనను నిర్దోషిగా ప్రకటించిన కోర్టుకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. 12 ఏళ్ల పాటు ఈ కేసులో న్యాయం కోసం పోరాటం చేశానన్నారు. ఈ సందర్భంగా పలు అవమానాలు సైతం తాను ఎదుర్కొన్నానని ఆమె గుర్తు చేసుకున్నారు. తనను చాలా మంది అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆ సమయంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఓబులాపురం మైనింగ్ కేసు నమోదయిన అనంతరం ఇదే సీబీఐ కోర్టుకు తాను కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కానని చెప్పారు. అయితే తనకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందన్నారు. తనపై రాజకీయంగా ఎన్నో ఆరోపణలు చేశారన్నారు. తాను అవినీతి చేశానని... జైలుకు వెళ్తానంటూ హేళన సైతం చేశారన్నారు.ఇటువంటి నేపథ్యంలో తాను నిర్దోషినంటూ ప్రకటించడంతో కోర్టుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన అనంతపురం జిల్లా ఓబులాపురం మైనింగ్ కేసుకు సంబంధించి సీబీఐ కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. ఐదుగురు నిందితులను ఇప్పటికే దోషులుగా తేల్చుతూ వారికి శిక్షలు సైతం కోర్టు ఖరారు చేసింది. ఏ1 శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఈ కేసులో కీలక నిందితుడి ఏ2 మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడు ఏళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఇక ఈ కేసులో నిందితులుగా ఉన్న మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డితోపాటు ఐఏఎస్ కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. దాదాపు 14 ఏళ్లపాటు ఈ



కేసును సీబీఐ కోర్టు విచారించింది.

**15 సంవత్సరాల తరువాత తుది తీర్పు**
ఓబుళాపురం మైనింగ్ కేసులో 15 ఏళ్ల తర్వాత తుది తీర్పు వచ్చింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీలో ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది.
ఓఎంసీ కేసులో 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఛార్జిషీట్ లో గాలి జనార్దన్‌రెడ్డి, గాలి జనార్దన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాసరెడ్డి పేర్లు చేర్చింది. మొత్తం 4 అభియోగపత్రాల్లో 9 మందిని నిందితులుగా చేర్చింది.
ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తూ మే నెలలోగా పూర్తి చేయాలంటూ గడువు విధించడంతో గత నెలలో వాదనలు ముగిసాయి. విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందారు. 2022లో తెలంగాణ హైకోర్టు ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జి చేసింది. తాజాగా సీబీఐ కోర్టు సబితా ఇంద్రారెడ్డిని, విశ్రాంత ఐఏఎస్ కృపానందంను నిర్దోషిగా తేల్చింది. మిగిలిన నిందితులకు సంబంధించి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించి, శిక్షలను ఖరారు చేసింది.

# పేద ప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి



**కోదాడ, విశాలభారతి:**
పేద ప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. సిపిఐ చిలుకూరు మండల 15వ మహాసభ నారాయణపురం గ్రామంలో చేపూరి కొండలు, పోరండ్ల మట్టయ్య, రెమిడాల జయసుధ అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాట ఫలితమే పాలకులు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా కమ్యూనిస్టు ఎజెండాను అమలు చేస్తామని ఎన్నికల తర్వాత వాటిని మరిచిపోయి దేశ సంపద మొత్తం కార్పొరేట్ వర్గాల పెత్తందారులకు దోచిపెడుతూ పేదవారిని విస్మరిస్తున్నారని అన్నారు. యువతకు కేంద్ర బడ్జెట్లో నిధులను కేటాయించకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా చోద్యం చూస్తున్నయని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి, వ్యవసాయ రంగానికి, కార్మిక రంగానికి బడ్జెట్లో నిధులను తగ్గించడం వలన దేశం ఏ రకంగా అభివృద్ధి చెందుతుందో పాలకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. ఈ సంవత్సరం మొత్తం కూడా మహాసభల సంవత్సరం అని పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ ఉత్సవాలతో ముందుకు పోతూ అన్ని స్థాయిలలో మహాసభలను జయప్రదం చేసుకొని గత మహాసభల నుండి నేటి మహాసభల వరకు పార్టీ సాధించిన విజయాలు వైఫల్యాలు చర్చించుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని ప్రజల పక్షాన నిలబడి బలమైన పోరాటాలకు రూపకల్పన చేసుకుని ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు. మహాసభకు ముందుగా పార్టీ జెండాను పల్లా వెంకటరెడ్డి ఆవిష్కరించారు. 250 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనగా 35 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొని దానిలో 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా షేక్ సాహెబ్ అలీ, కాంపాటి వెంకటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లవుల రాములు, బద్దం కృష్ణారెడ్డి, పుస్తెల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ టి.వి ఫోక్ సాంగ్స్ రవికి ఆర్థిక సహాయం

- వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని దైద కృష్ణారెడ్డి సహకారంతో

**హైదరాబాద్, విశాలభారతి:**
అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రముఖ యూట్యూబ్ ఆర్ టివి ఫోక్ సాంగ్స్ రవికి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని అనంతారం గ్రామపంచాయతీ దైదావారిగూడెంకు చెందిన దైద కృష్ణారెడ్డి 3000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. దైద కృష్ణారెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి, వారి తనయుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సేవలకు ఆకర్షితుడై వారి బాటలోనే నేను కూడా నడవాలని ఎంతో మంది వారి దృష్టికి వచ్చిన ప్రతి పేదవారికి ఎన్నో చెప్పలేని సహాయ సహకారాలు చేశారు. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మాట్లాడుతూ కృష్ణారెడ్డి సేవలు కొనియాడలేనివని, ఇలాంటి సేవలు మున్ముందు ఎన్నో చేయాలని కోరుకున్నారు. రవి కుటుంబ సభ్యులు దైద కృష్ణారెడ్డికి, అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులకు, చాకలి ఐలమ్మ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చర్లపల్లి అశోక్, చాకలి ఐలమ్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐతరాజు లక్ష్మణ్, చా.ఐ.స. నల్లగొండ జిల్లా అధ్యక్షుడు యలిజాల శంకర్,చాఐస నల్గొండ పట్టణ ఉపాధ్యక్షుడు అయితరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఐ ఝున్సీరెడ్డి నియంత పాలనా

- బిఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి

**దేవరుప్పల, విశాలభారతి:**
మండలకేంద్రంలో నిన్న జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సన్నాహక సమావేశంలో సొంత పార్టీ కాంగ్రెస్ నాయకులకు అవమానపరిచారని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులని వేదిక మీదకి ఆహ్వానించని ఎన్ఆర్ఐ ఝున్సీరెడ్డి అని,కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకుల పరిస్థితి ఇది అని,ఎస్సి మార్కెట్ చైర్మెన్ వేదికపై కూర్చునే హక్కు లేదా?ఎస్టీ మార్కెట్ చైర్మెన్ వేదిక పై కూర్చునే హక్కు లేదా? బిసి మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుకు కూడా వేదికపై కూర్చునే స్థాయి లేదా.?కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ కీ కూడా లేదా?కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులకీ వేదికను అలంకరించే హక్కు లేదా?కాంగ్రెస్ మండల పార్టీలో అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,జనరల్ సెక్రటరీలు అంటూ ఎవ్వరు లేరా?ఉన్న వేదికపై కూర్చోవద్దా?ప్రజాప్రతినిధులు అంటూ ఎవ్వరు లేరా?పాలకుర్తి కాంగ్రెస్ పార్టీలో మండల నాయకులు,సీనియర్ నాయకులు అంటూ ఎవరూ లేరా?అసలు ఈ పాలకుర్తిలో ఎంఎల్ఎ ను గెలిపించినటటువంటి కరుడు కట్టిన కాంగ్రెస్ నాయకులు ఎటు వెళ్లారు?ఓటు వేయించి జండాలు మోసిన కాంగ్రెస్ నాయకులు ఎటు వెళ్లారు?ఝున్సీ,యశస్వినిలు కష్టపడి గెలిపించిన నాయకులని వేదికల మీదకి ఆహ్వాణించడం లేదని,పాలకుర్తిలో కాంగ్రెస్ నాయకుల పౌరుషాలు ఎటు పోయాయని ఆయన హెద్దేవచేశారు.



# అసమర్థ, దక్షతలేని సీఎం

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం
- ఉద్యోగులను సీఎం అవమానించారు
- ఉద్యోగులకు, ప్రజలకు మధ్య చిచ్చుపెట్టేలా వ్యాఖ్యలు
- పరిపాలన చేతకాదని రేవంత్ రెడ్డి కాడి కింద పడేసిండు
- అధికారంలోకి వస్తారనే నమ్మకం లేక అడ్డగోలుగా హామీలు
- సీఎం వైఖరి వల్ల జీఎస్టీ, రిజిస్ట్రేషన్ల ఆదాయం తగ్గింది
- రేవంత్‌రెడ్డి ఫోర్త్ సిటీలో 2 వేల ఎకరాలు ఎలా కొన్నారు
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**
ఉద్యోగ సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని, మమ్మల్ని ఎన్ని తిట్టినా భరించాం, భరిస్తామని, తెలంగాణ ప్రతిష్ట దెబ్బతినేలా మాట్లాడుతూ ఉద్యోగులను సీఎం అవమానిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీని, మమ్మల్ని ఎన్ని తిట్టినా సహించేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు రాష్ట్ర భవిష్యత్‌కు శాపం పెట్టినట్లు ఉన్నాయని, రేవంత్ రెడ్డి అత్యంత అసమర్థ, దక్షతలేని సీఎం అని నిన్నటి వ్యాఖ్యలతో తేలిపోయిందని అన్నారు. ఢిల్లీ పార్టీలను నమ్మొద్దని ప్రజలకు కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారని, ఎన్నికలప్పుడు కేసీఆర్ చెప్పిన మాటలు నేడు అక్షరసత్యాలు అయ్యాయని తెలిపారు. తనకు పరిపాలన చేతకాదని సీఎం రేవంత్ రెడ్డి కాడి కింద పడేశారని అన్నారు.మూడేళ్ల క్రితం సరిగ్గా ఇదేరోజున రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తారనే నమ్మకం లేక అడ్డగోలుగా హామీలు ఇచ్చారని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఉద్యోగుల త్యాగాల గురించి ఎన్నో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడెలా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కదం తొక్కిన ఉద్యోగులను సీఎం రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని, ఉద్యోగులకు, ప్రజలకు మధ్య చిచ్చుపెట్టేలా రేవంత్‌రెడ్డి మాట్లాడారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలనే ఇవాళ ఉద్యోగులు అడుగుతున్నారని, రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇచ్చేందుకు పైసలు లేవా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఉన్నప్పుడు మంచిగా వచ్చిన కరెంట్, మంచినీళ్లు ఇప్పుడెందుకు వస్తలేవని, బీఆర్ఎస్ హయాంలో దేశానికి దిక్సూచిగా ఉన్న తెలంగాణ ఇవాళ దివాలా ఎందుకు తీసింది? ప్రశ్నించారు. ఆదాయం పెరిగిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ చేతిలో పెట్టామని అన్నారు.
బీఆర్ఎస్ రూ.6 లక్షల కోట్ల అప్పులు చేసిందని గతేడాది అన్నారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడేమో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8.50 లక్షల కోట్ల అప్పు చేసిందని అంటున్నారని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి రూపాయి కూడా ఆదాయం పెంచలేకపోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు రూ.2 వేల కోట్ల అప్పులు మాత్రమే చెల్లిస్తోందని అన్నారు. అప్పుల్లో తెలంగాణ 28వ స్థానంలో ఉందని పార్లమెంటులో కేంద్రమే చెప్పిందని, రేవంత్‌రెడ్డి వైఖరి వల్ల జీఎస్టీ, రిజిస్ట్రేషన్ల ఆదాయం తగ్గిందని ఆరోపించారు. స్వయంగా సీఎం బజారుకెక్కి మాకు అప్పు పుట్టడం లేదని అంటారా? అని ప్రశ్నించారు. భూములు తాకట్టుపెట్టి, లంచం ఇచ్చి అప్పు తెచ్చుకునే దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని, రేవంత్‌రెడ్డి 43 సార్లు ఢిల్లీకి వెళ్లి 43 పైసలు కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు.
ఏడాదిలోనే ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఫోర్త్ సిటీలో 2 వేల ఎకరాలు ఎలా కొన్నారని, రాష్ట్రం దివాలా తీస్తే అనుముల కుటుంబ ఆస్తులు ఎలా పెరుగుతున్నాయని నిలదీశారు. రేవంత్ రెడ్డి తమ్ముడు రూ.వెయ్యి కోట్లతో స్వచ్ఛ బయో అనే కంపెనీ పెట్టారని, రేవంత్ రెడ్డి అల్లుడు లగచర్లలో ఫార్మా కంపెనీ పెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
07.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




# తుకాం వేసిన ధాన్యాన్ని తరలించాలి

- **కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**

**ఆర్మూర్,విశాలభారతి:**

కొనుగోలు కేంద్రాలలో తూకం చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కేంద్రాల నిర్వహకులకు ఆదేశించారు.మాక్లూర్ మండలంలోని మాదాపూర్,మాక్లూర్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు.ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైతుల వద్ద కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిన ధాన్యం గురించి రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని,కేంద్రాలలో రైతులకు తాగు నీరు,టెంట్లు వేసి నిడ వంటి సౌకర్యాలు కల్పించాలి.లారిల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు.గన్ని బస్తాలు,ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు,తేమ శాతం కొలిచే మీటర్లు గ్రేయిన్ క్వలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులకు ఈ బ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని,ఎమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వహకులకు సూచించారు.అదనపు కలెక్టర్ వెంట ఆర్డీఓ సాయగౌడ్,ఐకేపీ డిపిఎం సా యి లు తదితరులు ఉన్నారు.



# ఘనంగా పాయం జన్మదిన వేడుకలు

- **బైక్ ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు, అభిమానులు**

**పినపాక, విశాలభారతి:**

మండల కేంద్రలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. అనంతరం పలు గ్రామాలలో పాయం అభిమానులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గాలివానకు నేలరాలిన మామిడి తోట

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

గత రాత్రి సంభవించిన తీవ్రమైన గాలి వాన ఈ ప్రాంత రైతులను గట్టి దెబ్బతీశాయి. మండలంలోని మామిడి తోటలు బలమైన ఈదురు గాలులకు చీలిపోయి,పండు నిండిన వృక్షాలు నేలకూలాయి. ముత్తారం గ్రామానికి చెందిన రైతులు వడ్డేపల్లి నరసయ్య, వెంకటస్వామి, కొప్పూరు గ్రామానికి చెందిన గద్ద కుమారస్వామి తెలిపిన వివరాల ప్రకారం, తోట నాటిన మొదటిసారిగా ఈసారి మంచి దిగుబడి వస్తుందని ఆశపడగా, ఒక్క రాత్రి గాలివానతో ఆశలు నెరసి పోయాయని వాపోతున్నారు. "ఇది మా కుటుంబానికి ఆదాయ మార్గం. ఇప్పుడు నష్టం లెక్కించుకోలేనిది," అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి**

నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు త్వరితగతిన స్పందించి ప్రభుత్వం తరఫున నష్ట పరిహారం మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. భీమా లేని పరిస్థితుల్లో ఈ నష్టం తమపై ఆర్థికంగా పెనుబారం అవుతుందన్నారు.



# ఆరు వేలు ఇవ్వాల్సిందే లేకపోతే ఊర్లో నుంచి వెళ్లేస్తాం

- **బొడ్రాయి కార్యక్రమంలో వసూల్ హవా**
- **ప్రతి ఇంటికి 6000 ఇవ్వాలని డిమాండ్**
- **లేదంటే మీ కుటుంబాలతో ఊరు వాళ్ళు ఎవరూ మాట్లాడరని ఆదేశాలు జారీ చేస్తున్నారట**

**పినపాక, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి ప్రతి ఒక్క కుటుంబం నుండి 6000 ఇవ్వాల్సిందేనని కొందరు గ్రామస్తులు ఆదేశాలు జారీ చేశారని కొందరు గ్రామస్తులు లబోదిబోమంటూ విలేకరుల ముందు వాపోయారు. ఈ సందర్భంగా సంబంధిత బాధితులు మాట్లాడుతూ మేమంతా ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నము తమ పరిస్థితులను అర్థం చేసుకోవాలని పలు కుల మతాలకు చెందిన వారు వారికి వివరిస్తున్నప్పటికీ తమ మాటలను లెక్కచేయకుండా డబ్బులు ఇస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయి, లేదంటే మీ పని అంతే, గ్రామంలో కూడా మీతో ఎవరూ మాట్లాడరు అంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇవ్వని వారితో గ్రామస్తులు ఎవరైనా మాట్లాడితే వారికి 5000 రూపాయల జరిమానా పడుతుందని బెదిరింపులకు పాల్పడుతున్నారట. వారి ఇళ్లల్లో జరిగే ఎటువంటి శుభకార్యానికైనా గ్రామస్తులు హాజరవద్దని కొందరు గ్రామస్తులు ఓ నియంతల వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజేపీ మండల అధ్యక్షుడిగా బస్వ భాస్కర్

**దేవరుప్పల విశాల భారతి**



దేవరుప్పుల బిజెపి మండల అధ్యక్షులుగా బస్వ. భాస్కర్ ను నియమించారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.గతంలో బూత్ అధ్యక్షునిగా మండల ఉపాధ్యక్షుడిగా క్రియాశీలకంగా పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనను దేవరుప్పుల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియమించిన పెద్దలు జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ గారికి, పాలకుర్తి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యేగా కాంటెస్ట్ చేసిన లేగా రామ్మోహన్ రెడ్డి గారికి, నా ఎన్నికకు సహకరించిన పెద్దలు రాష్ట్ర,జిల్లా నాయకులకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

# అనుమతి లేకుండా అడ్మిషన్లు

- **స్పెషల్ డిస్కౌంట్‌తో ఇగ్బాలియా ఇంటర్ కాలేజీల ప్రచారం**
- **ఆకర్షణీయ రంగు రంగుల బ్రోచర్స్ ప్రచారం**
- **నిబంధనలకు విరుద్ధంగా కాలేజీపై డీలక్స్ బంక్వెట్ హాల్**
- **విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కళాశాల యాజమాన్యం**
- **పట్టించుకోని అధికారులు**




కాలేజీ పైన ఫంక్షన్ హాల్




ఇగ్బాలియా కాలేజీ బ్రోచర్

**విశాలభారతి, హైదరాబాద్ :**

పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కావడంతో గ్రేటర్‌లో ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో అడ్మిషన్లు జోరందుకున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొన్ని యాజమాన్యాలు షెడ్యూల్ రాకముందే విద్యార్థులను చేర్చుకుంటున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రధానంగా అనుమతి లేని కళాశాలలు డిస్కౌంట్ పేరుతో విద్యార్థులను మోసగిస్తూ అందినకాడికి దోచుకుంటున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ పరిధిలోని చింతల మెట్ ఏరియాలో ఇగ్బాలియా జూనియర్ ప్రైవేట్ కళాశాల వెలిసింది. ఈ కళాశాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేవు. అయినా మమల్ని ఎవరు ఏం చెయ్యలేరు అన్నట్టుగా ఆకర్షణీయమైన రంగు రంగుల బ్రోచర్ల్సాం ప్లెట్ ముద్రించి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దర్జాగా అడ్మిషన్లు తీసుకుంటున్నారు. పేరొందిన కాలేజీల కంటే తాము 3040 శాతం వరకు తక్కువ ఫీజుతో బోధన అందిస్తామని, ఐఐటీ, జేఈఈ, నీట్ క్లాసులను ప్రత్యేకంగా నిర్వహిస్తామని తల్లిదండ్రులను నమ్మిస్తున్నారు. ఇప్పుడే జాయిన్ ఐతే తక్కువగా ఫీజు ఉంటుందని మరికొద్ది రోజులు అయితే ఫీజు పెరుగుతుందని తల్లి దండ్రులను ఉదారకొట్టుతున్నారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య కీలకమని, అడ్మిషన్లు తీసుకునే సమయంలో మంచి కాలేజీలను ఎంచుకుని పిల్లలను చేర్పించాలని, లేకపోతే వారి భవిష్యత్ ఆగమవుతోందని విద్యార్థి సంఘాల నాయకులు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.అనుమతిలేని ఇగ్బాలియా విద్యా సంస్థపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## నిబంధనలకు విరుద్ధంగా కళాశాలపై బంక్వెట్ హాల్

కళాశాలపై బంక్వెట్ హాల్ ఉండటం తీవ్ర వివాదాస్పదమవుతోంది. విద్యాసంస్థల భవనాల్లో వాణిజ్య ప్రాధాన్యం కలిగిన కార్యకలాపాలు నిషేధించబడినప్పటికీ, ఈ కళాశాలపై భారీ స్థాయిలో ఫంక్షన్ హాల్ నిర్వహణ కొనసాగుతోంది. ఇది విద్యాశాఖ నిబంధనలకు స్పష్టంగా విరుద్ధంగా ఉంది. కళాశాల భవనంలో రోజూ వివాహాలు, పార్టీల వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. శబ్ద కాలుష్యం, భద్రతా లోపాలతో విద్యార్థులు చదువుపట్ల అసహనానికి లోనవుతున్నారు. అనుమతి లేని కళాశాలను వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.



# చికాకు అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**కోదాడ, విశాలభారతి:**

అమెరికా దేశంలోని చికాగో నగరంలోని కార్మికులు అందించిన ఎర్రజెండా చేతబూని వారి స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి డి రవి అన్నారు. మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మేడే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో పనిగంటల తగ్గింపు కోసం కార్మికులు ఉద్యమాలను నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు ముక్కలు కాల్పులు జరపటంతో అమరులైన కార్మికులు తమనెత్తిరిమడుగుల్లో నుంచి ఎర్రజెండాను తీసి కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందని అన్నారు. ఆనాటి నుండి నీటి వరకు చికాగో అందులో అందించిన స్ఫూర్తితో మేడే వారోత్సవాలు గ్రామ గ్రామాన వాడ వాడన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మావోయిస్టుల పేరుతో అడువుల్లోని సంపదను దోచుకు వెళ్లడం కోసం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక పేదలను ఆదివాసీలను మావోయిస్టులు చిత్రం హతమారుస్తూ అనేక కుట్రలు పందుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వ్యాపార స్వలాభం కోసం కక్కుర్తి రాజకీయాలు చేస్తూ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ కాలం వెల్లదీస్తుందని వారు అన్నారు. బిజెపికి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు వారి విధానాలను తిపికొట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో చాలా భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యల్లవుల సైదులు, గ్రామ సెల్ కార్యదర్శులు సైదా, వీరబోయిన బాలయ్య, నాయకులు యల్లవుల శివ, వట్టేపు కోటయ్య, పొన్నం బ్రహ్మం, కోటయ్య, కీట్టయ్య, వీరయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మల్లు రవి గారికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

- **అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో చొరవ చూపిన ఎంపి**
- **ఎంపీకి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**విశాల భారతి-నాగర్ కర్నూల్:**



మంగళవారం నాగర్ కర్నూల్ లో పార్లమెంట్ సభ్యులు మల్లు రవిని కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందించడంలో ఏమాత్రం రాజీ పడకుండా అన్ని రకాలుగా అందరి నాయకులను సమన్వయం చేసి అర్హులైన వారికి ఇన్ని అందించడంలో అదేవిధంగా రాజీవ్ యువ వికాస్ క్రింద యువకులకు రుణాలు అందించడంలో బ్యాంకర్స్ తో మాట్లాడి ఒప్పించడంలో కీలకపాత్ర పోషించిన పార్లమెంటు సభ్యులు మల్లు రవికి స్థానిక కాంగ్రెస్ నాయకులు.. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఐలా శ్రీనివాస్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జెల్లా రమేష్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు..




# అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**మద్దూర్, విశాలభారతి:**

జిల్లాలోని మద్దూర్ మండల కేంద్రంలో మే 5 సోమవారం నుండి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి అయిన పీటి రమణ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు, క్రీడాకారులు సేద తీరుతునే ఫిజికల్ గా బలంగా ఉండేందుకు కృషి చేయాలని అందుకోసం ఈ అథ్లెటిక్స్ శిక్షణ శిబిరం అందరికీ ఉపయోగపడుతుందని,ఫిట్ నెస్ కోసం ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రీడాకారుల శిక్షణకు కావలసిన ఆటవస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ కోచ్ భాస్కర్,వాలీబాల్ కోచ్ ఫయాజ్,వెంకటేష్,వినోద్ కుమార్, క్రీడాకారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

బుధవారం,
07.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## పోలీసు కుటుంబానికి ఆర్థిక చేయూత.

**తిరుమలగిరి,విశాలభారతి:**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ ఇటీవల ఆకాలంగా మరణించడం జరిగినది. దివంగత పోలీసు సిబ్బంది కుటుంబాల అవసరాలు తీర్చడం లో భాగంగా పోలీసు చేయూత పథకం ద్వారా హెడ్ కానిస్టేబుల్ రమేష్ కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పోలీసు చేయూత పథకం చెక్కును ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో రమేష్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, సెష్పల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, బరోసా సెంటర్ మహిళా ఎస్సై మౌనిక, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి పిలుపు ని చ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తుందన్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయని, 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శించారు.పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలన్నారు. కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, తెలంగాణ రైతు జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి పాల్గొన్నారు.




# రైతుల ఇంట సిరుల పంట ఆయిల్ పామ్

- సాగుతో రైతుకు భరోసా
- త్వరలో ములుగులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని వంగర గ్రామంలో ఉద్యాన శాఖ, కేఎన్ బయోసైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు గోపాల్ రెడ్డి ఆయిల్ ఫామ్ క్షేత్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ హార్టికల్చర్ అధికారి సుస్మిత మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100% భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఎరువుల, నీటి యజమాన్య పద్ధతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు, వేసవిలో ఆయిల్ పామ్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని రైతులు సందేహ పడాల్సిన అవసరం లేదని అన్నారు. మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికి కృషి చేయాలని అన్నారు. 202526 సంవత్సరంకు కొత్తగా విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా కేన్ బయో సెన్సెస్ డిస్టిక్ మేనేజర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ, సాగు చేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. ఆయిల్ ఫామ్ టన్నుకు ధర 20,000 ఉందని తెలిపారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని కూడా ములుగులో నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ మహిపాల్, జైన్ ఫీల్డ్ ఆఫీసర్ శివ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి


- అందాల భామల పోటీల మీద పెట్టిన దృష్టి రైతులు పండించిన ధాన్యం కొనుగోలు పై దృష్టి పెట్టాలి
- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

**ఆర్మూర్, విశాలభారతి:**

తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అందాల భామల పోటీల మీద పెట్టిన దృష్టి రైతులపై కూడా పెట్టాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మాకు మండల పరిసరాల్లో ఆరబోసిన వడ్లను అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులు 90 రోజులపాటు పండించిన పంటను కొనకుండా కాలక్షేపం చేస్తున్న ప్రభుత్వానికి రైతుల ఉసురు తలుగుతుందని అన్నారు. కొన్ని సొసైటీలలో కాంట చేసిన వడ్లను లారీల కొరత ఉండడం వలన వారం రోజులపాటు రైస్ మిల్లులకు వెళుతున్నాయని, దీనివలన తరుగు వస్తుంది కావున రైతులు నష్టపోయే అవకాశం ఉంది తొందరగానే రైస్ మిల్ లకు పంపే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రైతులతో కలిసి కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు నూతుల శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షులు గంగోని మమతా రాజేశ్వర్, రమేష్ నాయక్, సురేష్ నాయక్, సంతోష్, వినోద్ పాల్గొన్నారు.




నిర్మాణంలోని స్కూల్ భవనం



ఫీజు స్ట్రక్చర్ కొటేషన్ వేసిన స్కూల్ సిబ్బంది




సీబీఎస్ఈ, ఎస్ఎస్సి, ఐజిసిఎస్ఈ పేర్లతో స్కూల్ బ్రోచర్

# స్కూల్ భవన నిర్మాణంలోనే అడ్మిషన్లు దందా

- అరంఘర్ లో హిదియ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు
- ఓపీ పర్మిషన్ 7th వరకు..అడ్మిషన్ తీసుకునేది 10th వరకు
- నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ, ఎస్ఎస్సి, ఐజిసిఎస్ఈ ఇస్లామిక్ ఎడ్యుకేషన్ పేరుతో లక్షల సంపాదన
- హిదియ స్కూల్ కి 10 th వరకు అనుమతి లేదు
- రాజేందర్ నగర్ ఎంఈఓ

**విశాలభారతి హైదరాబాద్:**

విద్య అనేది పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధం. అందుకే తల్లితండ్రులు తమ చేసిన కష్టం పిల్లలు పడొద్దని అప్పు చేసైనా ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ కి తమ పిల్లలను పంపిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్నా కార్పొరేట్ సంస్థలు లాభార్జనే ధ్యేయంగా పుట్టగొడుల్ల విద్యా సంస్థలను నెలకొల్పుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ అరంఘర్ లో హిదియ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అడ్మిషన్లు ప్రారంభించారు. కనీసం స్కూల్ భవన నిర్మాణం లేదు. పూర్తిస్థాయిలో ఇటుక గోడలు సైతం కాలేదు. ఫైర్ సేఫ్టీ లేదు, ప్లే గ్రౌండ్ లేదు, తరగతి గది పూర్తి కాలేదు. స్కూల్ ప్రారంభం సూచికగా ఓపీ పర్మిషన్ 7th వరకు తీసుకున్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా 10th వరకు అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారం స్కూల్ నిర్మాణ సంబంధిత ఇన్ఫ్రాస్ట్రక్చర అన్ని ఉండాలి. జీవో నంబర్ 91 ప్రకారం స్టేట్ గుర్తింపు స్కూల్స్ సీబీఎస్ఈ, ఎస్ఎస్సి, ఐజిసిఎస్ఈ ఇస్లామిక్ ఎడ్యుకేషన్ లాంటి పేర్లను పెట్టుకోకూడదు. ఇంకా పూర్తి స్థాయిలో స్టేట్ గుర్తింపు రాక ముందే




సీబీఎస్ఈ, ఎస్ఎస్సి,ఐజిసిఎస్ఈ ఇస్లామిక్ ఎడ్యుకేషన్ లాంటి పేర్లను తగిలించుకొని అమాయక తల్లిదండ్రులు నుంచి లక్షల రూపాయలను ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు.దర్జాగా అడ్మిషన్లు చేస్తున్నారు. ఇదే విషయంలో రాజేందర్ నగర్ ఎంఈఓ సంప్రదించగా ఓపీ పర్మిషన్ మాత్రమే ఉందని తెలిపారు. అదే విధంగా ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ, ఎస్ఎస్సి,ఐజిసిఎస్ఈ లాంటి పేర్లు పెట్టుకునే అనుమతి లేదని అన్నారు. అక్రమంగా అడ్మిషన్ లు తీసుకుంటున్నా హిదియ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ పై జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి గాని సదరు పాఠశాలపై చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని పలువురు విద్యాభిమానులు కోరుతున్నారు. సరైన గుర్తింపు లేని పాఠశాలలో చదివితే ప్రామాణికత లేని విద్య, అర్హత లేని బోధనా సిబ్బంది, విద్యార్థులకు భద్రత, మౌలిక వసతులు వంటి అంశాల్లో తగిన నియమాలు పాటించకుండా అడ్మిషన్లు తీసుకోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు.

# 306 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

- జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవర్
- ప్రభుత్వ పథకాలు అర్హులందరూ వినియోగించుకోవాలి.
- తెలంగాణ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.
- ప్రపంచంలో ఎక్కడ లేని పథకం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం
- సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి:**



సూర్యాపేట డివిజన్ లోని నాలుగు మండలాలలోని 306 మంది లబ్ధిదారులకు 3,06 కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సూర్యాపేట రెవెన్యూ డివిజన్లోని సూర్యాపేట 143 మందికి ,పెన్పహాడ్ 55, చివ్వెంల 66 ,ఆత్మకూర్ (ఎస్) 42, ఒక్కొక్కరికి 1,00,116 రూ॥ నిరుపేద యువతుల వివాహం కోసం అందజేయడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు వచ్చిన ఆడపడుచులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మాత్రమే డెలివరీలు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం తెలంగాణ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలలో వివాహాలు చేయుటకు ఆర్థికంగా చేయూత ఇవ్వాలని ప్రభుత్వం 1,00,116 రూపాయలు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద అందజేస్తుందని అందులో భాగంగా సూర్యాపేట డివిజన్లో 306 మందికి చెక్కులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్, ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయనున్నట్లు టూరిజం చైర్మన్ పేర్కొన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 3500 మందికి ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అనంతరం సూర్యాపేట శాసనసభ్యులు గుంటకడ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ పేద ఆడపిల్ల పెళ్లికి ఒక లక్ష 116 రూపాయలు అందించడం ప్రపంచం లోనే ఏ రాష్ట్రంలో లేదని ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా నిరుపేద కుటుంబాలకు సహాయం అందిస్తున్నారని తెలిపారు .గతంలో ఈ పథకం ద్వారా 50 వేల రూపాయలు అందించే వారిని ఆలోచించి దీనిని 1,00, 116 రూపాయలుగా పెంచి ఇవ్వడం జరుగుతుందని, ఈ పథకం అన్ని వర్గాల పేద ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి విషయంలో ఆలోచించి పేద ప్రజలకు పలు పథకాలు ప్రవేశపెట్టి తమ వంతు సహాయం అందిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్ ,సూర్యాపేట తాహ సిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పెన్ పహాడ్ తహసిల్దార్ లాలు, ఆత్మకూరు తహ సిల్దార్ హరి కిషోర్ శర్మ, చివ్వెంల తహసిల్దార్ కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉచిత పథకాలు రద్దుచేసి విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

- ఎకరంలోపు వ్యవసాయ భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలి .
- సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్.

**సూర్యాపేట,విశాలభారతి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనవసరమైన ఉచిత పథకాలు రద్దుచేసి ప్రజలకు కావలసిన నాణ్యమైన విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరుతో గొప్పలకు పోయి వేలాది కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా ప్రజలకు అవసరమయ్యే విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందిస్తే ప్రజలందరూ స్వాగతిస్తారని తెలిపారు. ఉచిత విద్య అందిస్తే ఎంతోమంది నిరుపేదల పిల్లలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జబ్బు చేస్తే ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చు భరించే శక్తి లేక వైద్యానికి దూరమై ఎంతోమంది పేదల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో విద్య, వైద్య రంగానికి భారీగా నిధులు కేటాయించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాస సముదాయాలు ఏర్పరచుకున్న వారికి రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టేదారు పాసుపుస్తకాలు ఉండి ఎకరంలోపు ఉన్నటువంటి భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్.కె రషీద్, సారగాండ్ల కోటేశు, వెంకట్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
07.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ఉప్పల్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

▸ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నాచారం,విశాల భారతి:**

తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ నియోజవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళ వారం నాచారం డివిజన్ పరిధి లోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయడం జరిగింది.10 లక్షల రూపాయల నిధులతో స్నేహపురి కాలనీ డాక్టర్ సైదయ్య హాస్పిటల్ ముందు పార్క్ లోపల ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు అలాగే 50 లక్షల రూపాయల నిధులతో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పనుల కొరకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి భూమి పూజ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్,డిఈ బాల కృష్ణ ,ఏఈ కీర్తి కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డా.కళ్లెం సాయి సుధీర్ రెడ్డికి ఓయూ డాక్టరేట్

**విశాలభారతి, ఓయూ:**



ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన కళ్ళెం సాయి సుధీర్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన కళ్ళెం ఇంద్రారెడ్డి, మంజుల దంపతుల కుమారుడైన కళ్లెం సాయి సుధీర్ రెడ్డి కి ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించింది. "ఫార్మా పరిశ్రమలో వర్కింగ్ క్యాపిటల్ నిర్వహణభారత దేశంలోని ఫార్మా కంపెనీల పై ఒక అధ్యయనం" అను అంశంపైనా ఓయూ ప్రస్తుత చీఫ్ వార్డెన్ డా. కొర్రెముల శ్రీనివాస్ కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టరేట్ పొందిన కళ్లెం సాయి సుధీర్ రెడ్డి ని కళాశాల అధ్యాపకులు,ఉద్యోగులు, తల్లి తండ్రులు, గ్రామస్థులు అభినందించారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



జిహెచ్ఎంసి నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్. వి కర్ణన్ ఐఏఎస్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



# భూ భారతిలో ప్రజల భాగస్వామ్యం అవసరం

▸ ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి.

**కీసర,విశాలభారతి :**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి చట్టం2025 అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్ కింద రెండోవ రోజు మంగళవారం కీసర మండలంలోని తిమ్మాయిపల్లి ,యద్గార్పల్లి (ఈస్ట్,వెస్ట్) రెవెన్యూ పరిధుల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు.ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి.రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి,వారి భూసంబంధిత సమస్యలు తెలుసుకున్నారు.చట్ట ఉద్దేశాలు వివరించి, సందేహాలు నివృత్తి చేశారు.ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆర్డీవో,ధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను గుర్తించి,పరిష్కార చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది రైతులకు సహకరించాలని సూచించారు.అధికారుల సమాచారం ప్రకారం,యద్గార్పల్లి ఈస్ట్ లో 96, వెస్ట్ లో 84, తిమ్మాయిపల్లిలో 34 దరఖాస్తులు స్వీకరించగా, మొత్తం 215 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సదస్సు ఏర్పాట్లు, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ తీరును ఆర్డీవో ఉపేందర్ రెడ్డి పరిశీలించి, తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారి సౌజన్యంతో పిల్లలకు ఉచిత క్రికెట్ శిక్షణ.

**సూర్యాపేట, విశాలభారతి:**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వారి సౌజన్యంతో నల్లగొండ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపాన గల సిటీ టాలెంట్ స్కూల్ వేదికగా వేసవి ఉచిత క్రికెట్ శిక్షణా శిబిరం మంగళవారం ప్రారంభం కానుంది. 8 నుంచి 19 ఏళ్ల లోపు బాల బాలికలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు నల్గొండ డిస్టిక్ క్రికెటర్ అసోసియేషన్ సెక్రెటరీ సయ్యద్ అమిరుద్దీన్ తెలిపారు. ఆసక్తిగల క్రీడకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సయ్యద్ అమిరుద్దీన్ తెలియజేశారు. ప్లేయర్ రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు సీనియర్ కోచ్ ప్లేయర్ షేక్ ఉస్మాన్ సెల్: 8520006696 ను సంప్రదించగలరని తెలిపారు





# రూ. కోటి 70 లక్షలతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ

▸ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్ చెరు పెద్ద ఆసుపత్రిగా పేరుందిన టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కోటి 70 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 70 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందే పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి నిర్మించి దశబ్ధి కాలం పూర్తి కావడం మూలంగా.. పైపులైన్లు, డ్రైనేజీలు, డోర్లు, ఫ్లోరింగ్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఇటీవల 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో పాటు ఏరియా ఆసుపత్రి పక్కనే నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిధుల నుండి మరో కోటి రూపాయలు ఏరియా ఆసుపత్రి మరమ్మతుల కోసం కేటాయించబోతున్నట్లు తెలిపారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కంకర సీనయ్య, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, టీఎస్ఎంఐడిసి ఏఈ రవీందర్ రెడ్డి, ఆస్పత్రి ఆర్ఎంవో ప్రవీణ, డాక్టర్ సల్మా, తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 101 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 46 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, గుమ్మడిదల మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదులను అణచి వేయాలి

▸ బీజేపీ రాష్ట్ర కన్వీనర్ గోపు రమణారెడ్డి,

**సికింద్రాబాద్, విశాలభారతి:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కన్వీనర్ గోపు రమణారెడ్డి, మాజీ సైనికుల విభాగం ఆధ్వర్యంలో టెర్రరిస్ట్ లను అణచివేయాలని మాజీ సైనికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కేంద్ర సీనియర్ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు కో ఇన్చార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి రావడం జరిగింది. మాజీ సైనికులతో ప్రతిజ్ఞ చేయించటం, టెర్రరిస్టులు చేస్తున్న అరాచక చర్యలకు విరుద్ధముగా పాకిస్తాన్ డౌన్, టెర్రరిజం నశించాలి అనే నినాదాలతో స్లొగన్స్ ఇస్తూ భారతదేశం పట్ల మాతృభూమి పట్ల బోర్డర్లో పని చేస్తున్నటువంటి సైనికులకు సపోర్టుగా ఉంటాం అవసరమైతే మేము కూడా యుద్ధంలో పాల్గొంటాం అన్నారు. తప్పకుండా ప్రపంచపటంలో పాకిస్తాన్ లేకుండా చేస్తాం అనే పౌరుషంతో మాజీ సైనికులు అందరూ కూడా ఏకధాటిగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనికులకు భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ సుధాకర్ రెడ్డి శాలువాలతో సన్మానం చేసి మాజీ సైనికులను అభినందించడం జరిగింది. మాజీ సైనికులతో అల్పాహారం చేసి అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఎల్లారెడ్డి, హైమా రెడ్డి, హానరీ కెప్టెన్ పెరుమాళ్, హానర్ కెప్టెన్ శర్మ, రమేష్, కృష్ణ, కళిందర్ సింగ్, ధనుంజయ, రవిలతో పాటు మాజీ సైనికులు పాల్గొని జాతీయ జెండా పట్టుకొని ఉత్సాహంగా ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్ ను బుద్ధి చెప్పాలని పలువురు మాజీ సైనికులు కోరడం జరిగింది .







# సాయినగర్ గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తాం

▸ మధుయాష్కీ గౌడ్.

▸ అగ్నిప్రమాదం లో ఇల్లు కాలిపోయిన సాయి నగర్ గుడిసెల ప్రాంతాన్ని సందర్శించిన మధుయాష్కి గౌడ్

▸ ఇల్లు, ఇంటి సామాను కాలిపోయిన తీరును చూసి చలించిన మధుయాష్కీ

▸ బాధితులకు ఓదార్పు

▸ వ్యక్తిగతంగా బాధితులకు రూ. 3000 చొప్పున ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ

▸ కలెక్టర్, ఆర్ డి ఓ తో మాట్లాడి తక్షణ సహాయం అందించాలని సూచన

**ఎల్బీనగర్, విశాలభారతి:**

అగ్ని ప్రమాదం ఘటనలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన నాగోల్ సాయి నగర్ గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇంటి పథకం కింద పక్కా గృహాలను కట్టించి ఇస్తామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం సంభవించి గుడిసెలు కాలిపోయిన నాగోల్ సాయి నగర్ కాలనీని మంగళవారం నాడు ఆయన సందర్శించారు. ప్రమాదంలో పేదల గుడిసెలు, ఇళ్లల్లోని బియ్యం , బట్టలు, పుస్తకాలు, గృహోపకరణాలు కాలి బూడిదైన తీరును చూసి చలించిపోయారు. కన్నీరుతో బాధితులు చెప్పిన ఆవేదనను విని వారిని ఓదార్చారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని భరోసా కల్పించారు. బాధితులకు న్యాయం చేసే విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సాయి నగర్ గుడిసవాసులు అందరికీ ప్రభుత్వం అందిస్తున్న రూ. 5లక్షల ఆర్థిక సహాయంతో పక్కా ఇల్లు కట్టించేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా బాధిత కుటుంబాలకు రూ. 3వేల చొప్పున వ్యక్తిగతంగా తక్షణ సహాయాన్ని అందజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలకు రూ.6 వేలచొప్పున నగదు, బియ్యం అందించేలా ఇప్పటికే కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్ అంగీకరించారని పేర్కొన్నారు. కానీ రూ.12 వేల చొప్పున ఇవ్వాలని కలెక్టర్ తో మాట్లాడినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఇల్లు నిర్మించుకునేంతవరకు తలదాచుకునేందుకు అధికారులతో మాట్లాడి స్థానికంగా ఉన్న జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో బస ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. సాయి నగర్ గుడిసెలలో 620 కుటుంబాలు నివాసం ఉంటున్నప్పటికీ, 450 మంది వరకే ఇళ్ల పట్టాలు ఉన్నాయని, వారితోపాటు మిగతా వారందరు కూడా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారులుగా ఎంపిక చేస్తామని భరోసా ఇచ్చారు. అంతే బాధ కలిగిస్తుందని..దాచుకున్న డబ్బులు, పిల్లల పుస్తకాలు, రేషన్ ఆధార్ కార్డులు సర్టిఫికెట్లతో పాటు శుభకార్యాల కోసం కొన్న బట్టలు, బంగారం కూడా మంటల్లో కాలి బూడిదవడం ఎంతో ఆవేదన కలిగిస్తుందని పేర్కొన్నారు. బాధితులకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని తహసీల్దార్ కు సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి బాధితులతో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు మంజులా రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, గణేష్ నాయక్, నాయకులు చెరుకు చిరంజీవి గౌడ్, భవాని శంకర్ గౌడ్, విజయపాల్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, ఉరిపక్క రవి, గణేష్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కవిత తదితరులు ఉన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
07.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com






# ధన్వాడ చందుకు ఓయూ న్యాయశాస్త్రంలో పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం

హైదరాబాద్ ,విశాలభారతి:

న్యాయశాస్త్రంలో అత్యుత్తమ పరిశోధనలకు గుర్తింపుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ధన్వాడ చందుకు అధికారికంగా డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీని ప్రదానం చేసింది. "భారతదేశంలో న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం మరియు న్యాయ నియామకాలు ఒక క్లిష్టమైన అంచనా" అనే శీర్షికతో ఉన్న డాక్టోరల్ థీసిస్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని లా విభాగం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా మాజీ డీన్ మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. పంత్ నాయక్ మార్గదర్శకత్వంలో పూర్తయింది. ఈ పరిశోధన భారతదేశంలో న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం మరియు న్యాయ నియామకాలు అనే అంశానికి గణనీయమైన సహకారాన్ని అందిస్తుంది మరియు విద్యావేత్తల నుండి మంచి ఆదరణ పొందింది. ఈ పరిశోధన ధన్వాడ చందు విద్యా మరియు వృత్తిపరమైన ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. భువనగిరిలోని PJMFC కోర్టులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్న ధన్వాడ చందు, పేద కుటుంబంలో పుట్టి, వైకల్యం ఉన్నప్పటికీ, Ph.D. అవార్డు కోసం థీసిస్‌ను పూర్తి చేయడానికి చాలా కష్టపడి తన లక్ష్యాన్ని సాధించాడు



# పాకిస్తానీయులను గుర్తించి పంపించండి

- తెల్లాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రాంబాబు గౌడ్
- రామచంద్రపురం తహసిల్దార్ కు వినతి పత్రం

పటాన్ చెరు,విశాలభారతి

రామచంద్రపురం మండల పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను గుర్తించి ఇక్కడ నుండి పంపించాలని తెల్లాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బీ.రాంబాబు గౌడ్ డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న పాకిస్తానీలను గుర్తించి ఇక్కడి నుండి తరలించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం రాంచంద్రపురం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంషాబాద్ రాజు, దేవేందర్ గౌడ్, రాజేందర్ రెడ్డి, వీరారెడ్డి, మాణికరెడ్డి, ప్రవీణ్ యాదవ్, బొజ్జ సుధీర్, సాయిప్రసాద్ రెడ్డి, నర్సిములు, వేణు మాధవరెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దండెం రాంరెడ్డి

పెద్ద అంబర్పేట్,విశాలభారతి:



తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మంత్రివర్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని బంజారాహిల్స్ నంది నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఉన్న రాజకీయగాజరుగుతున్నటువంటి విషయాలపై చర్చించినట్లు రాష్ట్ర భారత రాష్ట్ర సమితి నాయకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ దండెం రామ్ రెడ్డి తెలిపారు.



# మచ్చలేని నాయకురాలు సబితమ్మ

- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

ఆమనగల్లు,విశాలభారతి:

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ఇనుప గనుల అక్రమ తవ్వకాల కేసులో 14 సంవత్సరాల తరవాత ఈ రోజు సీబీఐ కోర్టు తీర్పునిచ్చింది. తీర్పులో భాగంగా మాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తీర్పునివ్వడంపట్ల రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలో సబితమ్మ అభిమానులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు.2011 లో సబితా ఇంద్రారెడ్డి గారిపై అప్పటి ప్రభుత్వం ఓబుళాపురం మైనింగ్ కేసులో పాత్ర ఉన్నట్లు అభియోగం మోపిందని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి గారు ప్రజల మనిషని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నేత అని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి గారు మచ్చలేని నాయకురాలని, చట్టాలపై ,కోర్టులపై పూర్తి విశ్వాసం, గౌరవం ఉన్న నేత అని అన్నారు.ఈకేసులో సబితాఇంద్రారెడ్డి పాత్ర లేదని, వారికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేనందున వారిని నిర్దోషిగా ప్రకటించడం పట్ల సబితమ్మ అభిమానులు సంబరాలు జరుపుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,గోవర్ధన్,మహేష్,శేఖర్, యాదయ్య,కృష్ణయ్య, నర్సింహ్మా,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు,విశాలభారతి:



రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షలో రాష్ట్రస్థాయి 2వ ర్యాంకు సాధించిన మునుగోడు పట్టణానికి చెందిన జర్నలిస్టు దుబ్బ విజయ భాస్కర్, రాధల కుమారుడు దుబ్బ సాయిశ్రీ వర్షిత్ ను హైదరాబాదులోని తన నివాసంలో మంగళవారం సన్మానించి అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,పై చదువుల కొరకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా నిర్మొహమాటంగా అడగమని విద్యార్థికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి, ఎండి అన్వర్, పందుల నరసింహ,దుబ్బ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# అక్రమ నిర్మాణదారులకు వంత పాడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

- అక్రమ నిర్మాణదారులకు వంత పాడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- ఆక్రమ నిర్మాణాలపై లాలూచీ పడుతూ
- డబ్బులు దండుకోవడమే వీరి లక్ష్యం
- చర్యలు ఉండవు అవినీతే ప్రధాన కర్తవ్యం
- అక్రమాలను నోటీసుల పేరుతో కాలయాపన
- అక్రమం సక్రమయ్యేలా దారి చూపుతారు
- సీజ్ చేసే అధికారం ఉన్న ఆ పని చేయరు
- కూల్చివేతలు అసలే లేవు



కొత్తపేట డివిజన్లోని ఓ భారీ అక్రమ వాణిజ్య షెడ్ నిర్మాణం.




ఎల్బీనగర్ ,విశాలభారతి :

లంచాల మత్తులో నిండా మునిగిన సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు బహిరంగంగా ప్రోత్సహిస్తూ అక్రమార్యులకు రాజమార్గం చూపిస్తూన్నారు. తమ జేబులు దండిగా నింపుకొంటూ ఇటు ప్రభుత్వాన్ని నష్టపరుస్తూ తమ సొంత ఆస్తులను భారీగా పెంచుకుంటున్నారు. ముఖ్యంగా సరూరుగర్ టౌన్ ప్లానింగ్ లో చేరితం నా భూతో భవిష్యత్తు అనే స్థాయిలో విజృంభించడం కోసమేరుపు, అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు అక్రమార్కులకు రాజ ద్వారం తెరిచి ప్రోత్సహిస్తూ ప్రజల ప్రాణాలు గాల్లో కలపడానికి సిద్ధపడుతున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా అటువైపు కన్నెత్తి చూడరానికి సాహసం చేయడం లేదంటే అవినీతి ఎంత శృతిమించిందో అర్థం చేసుకోవచ్చు. సామాన్యులపై ప్రతాపం చూపించే అధికారులు ఆక్రమార్కుల మోచేతి నీళ్లు తాగుతూ చర్యలు తీసుకోవడానికి జంకుతున్నారంటే ఏ స్థాయిలో మీరు అవినీతికి పాల్పడుతున్నారో పరిస్థితిని అంచనా వేయొచ్చు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటూ అది చాలదు అంటూ ఆక్రమార్యుల దగ్గర మోచేతి నీళ్లు తాగుతూ తమ వ్యక్తిగత ఆస్తులను భారీగా పెంచుకుంటూ పోతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

### హస్తినాపురం డివిజన్‌లో అక్రమ నిర్మాణాలు

సమాజంలో అవినీతిని అరికట్టాల్సిన అధికారులే ఆక్రమార్కులతో చేతులు కలిపితే,వీరికి సర్వాధికారాలు ఉన్నప్పటికీ అక్రమార్క్ లకు కొమ్ము కాస్తూ చర్యలు చేపట్టడానికి వెనుకంజ వేయడం అత్యంత దౌర్భాగ్యం అని సామాజికవేత్తలు వాపోతున్నారు. ఇకనైనా లంచాల పరంపర కొంత తగ్గించుకుని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సామజిక కార్యకర్తలు, స్థానికులు ఆశిస్తున్నారు.

### సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దృష్టి పెట్టాలి :



సరూర్నగర్ సర్కిల్ పరిధిలో అవినీతి చాలా జరుగుతుందని డిప్యూటీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ ఏసీబీ,వీళ్ల ధ్యాసంత అక్రమ సంపాదన ఎలా సంపాదిద్దామని ఆలోచన తప్ప ప్రభుత్వం ఆదాయానికి ఎలా పెంచాలని, గాని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని లంక లక్ష్మీనారాయణ ఫైర్ అయ్యాడు తాను కొన్ని అక్రమ నిర్మాణాల పై గత మూడు నెలలుగా ఫిర్యాదులు చేస్తున్న తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి, కాలయాపన చేసి అక్రమ నిర్మాణదారుల నుండి డబ్బులు దండిగా దండుకుంటున్నారన్నారు. సరూర్నగర్ సర్కిల్లో ప్రజల కోసం సాయంత్రం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రజల కోసం సందర్శన వేళలని బోర్డ్ పెట్టిన సరూర్నగర్ సర్కిల్ లో మాత్రం ఏ ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్నారు.సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ ఏసీబీ సత్యభామ ను వివరణ కోరగా నా పరిధిలోని అక్రమ నిర్మాణాలన్నిటిని త్వరలోనే సీజ్ చేస్తామని తెలిపారు.

**లంక లక్ష్మీనారాయణ. సామాజిక ఉద్యమకారుడు. ఎల్బీనగర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్.**



హస్తినాపురం డివిజన్లో అక్రమ కమర్షియల్ నిర్మాణం



# శభాష్ స్టూడెంట్స్..

- పది ప్రతిభావంతులకు అభినందనలు
- విద్యార్థులకు సన్మానించిన కాట దంపతులు

పటాన్ చెరు,విశాలభారతి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు అభినందించారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ పద్మావతి హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. మంగళవారం విద్యార్థులు వారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పదో తరగతి పరీక్షల్లో స్కూల్ టాపర్ బిందు (568) మార్కులు, దివ్య (550) మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. దొరస్వామి, ప్రీతి, సాయిరాం (535) మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరిని కాట శ్రీనివాస్ గౌడ్, ఆయన సతీమణి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధా అభినందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన గడ్డ మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని గడ్డ మల్లయ్య గూడ మాజీ సర్పంచ్ గుండ్లపల్లి సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. గడ్డమల్లయ్య గూడం గ్రామానికి చెందిన వరికుప్పల నరసింహ రూ. 60 వేలు , మైలారం అనసూయ రూ .14 వేలు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం గుండ్లపల్లి సురేందర్ రెడ్డి తో పాటుగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇక్కె మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ యార అశోక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇక్కె శరమంద, ఆవ బీరప్ప, పాండు రంగారెడ్డి, అచ్చన యాదయ్య, వరికుప్పల శ్రీశైలం, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.